పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

వైభవంగా నవగ్రహ విగ్రహప్రతిష్ఠాపన

జ్యోతినగర్, జనవరి 8: ఐదో డివిజన్ మల్కాపూర్‌లోని శివ పంచాయతన ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం నవగ్రహ విగ్రహప్రతిష్ఠాపన చేశారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ మనాలీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడ కార్పొరేటర్ కృష్ణవేణి, ముస్తఫా, వేదపండితులు ముస్త్యాల సంతోష్‌శర్మ, రుద్రభట్ల సత్యనారాయణ శర్మ, రుద్రభట్ల వామన్‌శర్మ, సురేశ్ శర్మ, భక్తులు, మల్కాపూర్ వాసులు ఉన్నారు.

క్రీడలకు యాజమాన్యం ప్రాధాన్యం

కోల్ ఇండియా పోటీలకు వెళ్తున్న సింగరేణి క్రీడాకారులు

యైటింక్లయిన్ కాలనీ జనవరి 8: సింగరేణి యాజమాన్యం క్రీడలకు ప్రాధాన్యమిస్తుందని ఆర్జీ-2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ అన్నారు. సోమవారం సీఈఆర్ క్లబ్‌లో 31వ వర్క్ పీపుల్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్రీడా వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. యువ ఉద్యోగులు ఆటల్లో పాల్గొని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. సింగరేణి ఏటా క్రీడలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి మైదానాల అభివృద్ధి, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఆనంతరం ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించిన అఖిల్‌ను అభినందించారు. గుర్తింపు సంఘం కార్యదర్శి జిగురు రవీందర్, ఎస్‌వోటూ జీఎం బచ్చ రవీందర్, అధికార ప్రతినిధి జీ. రాజేంద్రప్రసాద్, డీవైపీఎం వేణుగోపాల్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ నరేందర్‌రెడ్డి ఉన్నారు.

కోల్ ఇండియా లాన్‌టెన్నిస్ పోటీలకు సింగరేణి జట్లు

కోలిండియా లాన్‌టెన్నిస్ పోటీలకు సింగరేణి జట్టు సోమవారం తరలివెళ్లింది. ఈ నెల 10 నుంచి ఛత్తీస్‌ఘడ్‌లోని ఎన్‌సీఈఎల్ సంస్థ ఆధ్వర్యంలో బిట్‌గావ్‌లో కోలిండియా లాన్‌టెన్నిస్ పోటీలు జరుగనున్నాయి. ఈ పోటీలకు సింగరేణి నుంచి సింగిల్స్, డబుల్స్, వెటరన్ విభాగంలో పాల్గొనేందుకు 8మంది క్రీడాకారులు తరలివెళ్లారు. సింగరేణి జట్టుకు మేనేజర్‌గా మందమర్రి ఏరియా సీనియర్ పీవో కార్తీక్, కోచ్‌గా ఆర్జీ-1 స్పోర్ట్స్ మేనేజర్ రమేశ్ క్రీడాకారులతో కలిసివెళ్లారు. ఎంపికైన వారిలో టీం సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, శేఖర్, రవి, వెంకటేశ్వర్లు, సంజీవ్, శ్రీమన్నారాయణ, శశిధర్ రెడ్డి, తిరుపతి ఉన్నారు.

అవార్డు గ్రహీతకు ఆత్మీయ సన్మానం

రామగిరి, జనవరి 8: ఇటీవల సావిత్రీబాయి పూలే అవార్డు అందుకున్న కల్వచర్లకు చెందిన ప్రకృతి వైద్య నిపుణురాలు శరణ్యను సర్పంచ్ గంట పద్మ-వెంకటరమణారెడ్డి సోమవారం సన్మానించారు. అనవేని కుమార్, ఆసం తిరుపతి, మేకల మారుతి, కనకయ్య, చింతిరెడ్డి సదారెడ్డి, రంగు రాజబాబు, పిడుగు సతీశ్, తీగల శ్రీధర్ పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

జూలపల్లి : చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయరమణ రావు

జూలపల్లి, జనవరి 8 : ప్రభుత్వాలు మారినా ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి మెలిసి బాధ్యతాయుతంగా పని చేసి, ప్రజల సమస్యలు తీర్చాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల సమావేశానికి తొలిసారి వచ్చిన ఎమ్మెల్యేకు సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఐకేపీ కార్యాలయంలో సిబ్బంది, స్వశక్తి మహిళలు కలిసి సత్కరించారు. 19 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు రూ. 19 లక్షల పైచిలుకు చెక్కులు పంపిణి చేశారు. ప్రతి ఆడబిడ్డకు ప్రభుత్వం తరపున రూ. లక్ష 16 తోపాటు, తులం బంగారం ఇచ్చి ఆశీర్వదిస్తామని పేర్కొన్నారు. ఇక్కడ జడ్పీటీసీ సభ్యుడు బొడ్డుల లక్ష్మణ్, వైస్ ఎంపీపీ మొగురం రమేశ్, ప్రజాప్రతిని దులు, తహసీల్దార్ బషీరొద్దీన్, ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

జవాబుదారీగా పనిచేయాలి

సుల్తానాబాద్/సుల్తానాబాద్ రూరల్, జనవరి 8: సమస్యలు పరిష్కరించడంలో అధికారులు, ప్రజాప్రతి నిధులు జవాబుదారీగా పనిచేయాలని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలువురు సర్పంచులు పేర్కొన్నారు. తమ బిల్లులు వచ్చే వరకు పదవి కాలం పొడిగించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. కాట్నపల్లిలో నూతన పంచాయతీ భవనాన్ని సర్పంచ్ మోరపల్లి మోహన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతకు ముందు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు నాయకులు ఘన స్వాగతం పలికి, సన్మానించారు. జీపీ భవనం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. గ్రామంలోని రామాలయంలో ఎమ్మెల్యే పూజలు చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, జడ్పీటీసీ మినుపాల స్వరూప ప్రకాష్‌రావు, ఏఎంసీ చైర్మన్ బుర్ర మౌనికశ్రీనివాస్, డీఈ దేవేందర్, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో శశికళ, ఎంపీవో ఫయాజ్ అలీ, పీఆర్ ఏఈ సతీశ్, నాయకులు ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

కాల్వశ్రీరాంపూర్, జనవరి8: మండలంలోని 32 మందికి మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను తహసీల్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే విజయరమణారావు పంపిణీ చేశారు. తహసీల్ కార్యాలయం శిథిలావస్థలో ఉందని, నూతన భవనం మంజూరు చేయాలని తహసీల్దార్ జాహెద్‌పాషా కోరగా, స్పందించిన ఎమ్మెల్యే నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీ టీసీ వంగళ తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష, విండో చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ధీరజ్ కుమార్, గిర్దావర్ నర్సింగం, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ భళా..

విద్యార్థి ప్రదర్శిస్తున్న ఎగ్జిబిట్

మంథని/మంథని రూరల్, జనవరి 8: విద్యార్థులు పాఠ్య పుస్తకాలకు మాత్రమే పరిమితం కాకుండా వారిలోని సృజనాత్మకతను వెలికి తీసే విధంగా మండలంలోని కన్నాల జిల్లా పరిషత్ పాఠశాలలోని ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. ప్రధానోపాధ్యాయుడు హరిప్రసాద్, ఉపాధ్యాయులు స్వరూప, శారద, లక్ష్మీదేవి విద్యార్థులకు తగు సూచనలు, అందిస్తూ ఎగ్జిబిట్స్‌ను తయారు చేసే విధంగా ప్రోత్సహిస్తున్నారు. 9వ తరగతి చదువుతున్న రిషికేతన్ డే అండ్ నైట్ అనే ఎగ్జిబిట్‌ను తయారు చేశాడు. ఈ ఎగ్జిబిట్‌లో సూర్యుడి చుట్టూ భూమి గుడ్రంగా ఎలా తిరుగుతుంది అనే విషయం అందరికీ క్లుప్తంగా అర్థమయ్యేలా వివరించి శభాష్ అనిపించుకున్నాడు. విద్యార్థులంతా దేశానికి, ప్రపంచానికి, మానవాళికి ఉపయోగపడే విధంగా పలు ఎగ్జిబిట్స్‌ను తయారు చేయడం అందరినీ ఎంతగానో ఆకర్షింప చేసింది. సోమవారం పాఠశాలకు వెళ్లిన 'నమస్తే తెలంగాణ' విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్‌ను తన కెమెరాలో క్లిక్ మనిపించింది.

పేద విద్యార్థికి ఆర్థికసాయం

ముత్తారం, జనవరి 8: ఓడేడ్‌కు చెందిన బేతి రాజేశ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. ఇటీవల అతడి తండ్రి ఓదెలు మరణించగా రాజేశ్ చదువు కోసం ఎకనామిక్స్ లెక్చరర్ పంజాల జయ ఆనంద్ దంపతులు రూ.2 వేల ఆర్థిక సాయం అందించారు. అలాగే కళాశాలకు పోడియం బహూకరించారు.

బియ్యం సరఫరా చేయాలి

పెద్దపల్లి, జనవరి8: ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి స్కూల్ పాయింట్ల వద్దకు నేరుగా మధ్యాహ్న భోజనం బియ్యం సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బియ్యం సరఫరాపై అధికారులు, స్టేజ్ 2 రవాణా కాంట్రాక్టర్లతో సమీక్షించారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు బియ్యం నాణ్యత, తూకం సరి చూసుకోవాలన్నారు. ఈ విషయంలో ఫిర్యాదులు వస్తే ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందులో డీఈవో మాధవి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం

రామగిరి, జనవరి 8: పేద ప్రజలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్యమని క్లబ్ గవర్నర్ హనుమాండ్ల రాజిరెడ్డి పేర్కొన్నారు. సెంటినరీకాలనీ క్లబ్ సభ్యులను సోమవారం కలిసి క్లబ్ సేవలను మరింత మెరుగుపర్చాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలో 105 క్లబ్‌లు, 3500 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. కరీంనగర్‌లో స్క్రీనింగ్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, డైరెక్టర్లు వెంకటరమణారెడ్డి, శరణ్య, మారుతి, దొడ్ల శ్రీనివాస్, కళాధర్ రెడ్డి, తీగల శ్రీధర్ పాల్గొన్నారు.

5వ తరగతిలో ప్రవేశాలకు గడువు పెంపు

పెద్దపల్లి కమాన్, జనవరి 8 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ఐదో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు జనవరి 20 వరకు పొడిగించినట్లు జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సమన్వయ అధికారి ఎం మంజుల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ పాఠశాలల్లో ఐదో తరగతిలో గురుకుల ప్రవేశాలకు ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు https://tgcet.cgg.gov.in వైబ్‌సైట్‌ను సందర్శించాలని మంజుల పేర్కొన్నారు.

ప్రభుత్వ ఐటీఐలో అప్రెంటిస్‌షిప్ మేళా

జ్యోతినగర్, జనవరి 8: ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులకు సోమవారం రామగుండంలోని ప్రభుత్వ ఐటీఐలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహించారు. ఐటీఐలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డీజిల్, మోటర్ మెకానిక్, వెల్డర్, ప్లంబర్, ఇతర ట్రేడ్‌లకు చెందిన 216మంది అభ్యర్థులు అప్రెంటిస్‌షిప్ కోసం హాజరయ్యారు. పలు కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఇంటర్వ్యూలు తీసుకున్నారు. అభ్యర్థుల ఎంపిక అర్హత ఆధారంగా ఉంటుందని రామగుండం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ సురేందర్ తెలిపారు. ఇక్కడ అప్రెంటిస్‌షిప్ శిక్షణ అధికారి విద్యాసాగర్‌రెడ్డి, కేశోరాం సిమెంట్, ఆదర్శ ఆటోమోటర్స్, వరుణ్ మోటర్స్, ఎల్‌అండ్‌టీ, రెనే కంపెనీల ప్రతినిధులు ఉన్నారు.

కేజీబీవీ ఎదుట ఏబీవీపీ ధర్నా

సుల్తానాబాద్ రూరల్, జనవరి 8: భూపతిపూర్ కేజీబీవీ ఎదుట ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ మాట్లాడారు. కేజీబీవీలో 7వ తరగతి విద్యార్థినికి ఈ నెల 6న రాత్రి పాము కాటు వేసిందన్నారు. బెడ్స్ లేకపోవడంతోనే పాటు ఈ ఘటన చోటుచేసుకుందన్నారు. మౌలిక వసతి లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. డ్యూటీలో ఉన్న ఉపాధ్యాయులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఎస్‌వో స్వప్నను వివరణ కోరగా పురుగు కుట్టినట్లు అనిపించడంతో వెంటనే చికిత్స చేయించామని, ప్రస్తుతం క్షేమంగా ఉందన్నారు.

సుందిళ్ల నుంచి కరకట్ట నిర్మించండి

కోల్‌సిటీ, జనవరి 8: సుందిళ్ల నుంచి గోదావరిఖని వరకు గోదావరి నదికి కరకట్ట నిర్మాణం చేపట్టాలని, విఠల్‌నగర్‌లో నిలిచిపోయిన సమీకృత మార్కెట్‌ను పునరుద్ధరించాలని, గోదావరి వంతెనపై ఆత్మహత్యలను నిర్మూలించేందుకు ఫెన్సింగ్ పూర్తి చేయాలని కోరుతూ ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్ సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. రామగుండంలో మహిళల అభ్యున్నతి కోసం స్త్రీనిధి ఏర్పాటు చేయాలని, శ్రీనగర్, సప్తగిరి కాలనీలను ఆనుకొని ఉన్న చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మార్చాలని, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ చర్యలతో రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఇక్కడ సభ్యులు శ్రీనివాస్, అనిల్, కుమార్, రాజ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED
Rizee is hiring Sales Executives Female and Male to work in Warangal, Karimnagar and mahabubnagar. Qualification: GRADUATION OR POST GRADUATION, Experience 0-1 year, Basic pay plus, travel expenses and incentives based on Sales done. Please share your resume to hr@rizee.inRizee contact no:
7075448813

CHANGE OF NAME
★I, SUNKE CHANDRAIAH, S/o. RAJAIAH, R/o. 2-84, Chinnapur, Buggaram, Jagityal, TS, Have changed my name As SUNKE CHANDU, S/o. RAJAIAH
NT-319321

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

భూ ఆక్రమణలపై కఠినంగా వ్యవహరించండి

- కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్
- రామగుండం కార్పొరేషన్ అధికారులతో సమీక్ష

కోల్‌సిటీ : అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

కోల్‌సిటీ, జనవరి 8: రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో భూ ఆక్రమణలపై కఠినంగా వ్యవహరించాలని, ప్రజల జీవన విధానం సజావుగా సాగేందుకు కార్పొరేషన్ నిధులను పకడ్బందీగా వినియోగించాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సూచించారు. రామగుండం కార్పొరేషన్ పనితీరుపై సోమవారం బల్దియా కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్పొరేషన్ ప్రజలకు పురపాలక శాఖ తరపున నిర్దేశిత సేవలు పకడ్బందీగా అందేవిధంగా విధులు నిర్వర్తించాలని, పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, రామగుండంలో అందుబాటులో ఉన్న 47 ఆటోలు, 12 ట్రాక్టర్లను వినియోగిస్తూ ప్రతి ఇంటి వద్ద చెత్తను సేకరించాలని ఆదేశించారు. జనాభాకు అనుగుణంగా డంప్ సైట్ ఎంపిక చేయాలని తెలిపారు. పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో నగర కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్ రావు, తహసీల్దార్ కుమారస్వామి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలను సత్వరమే పరిష్కరించండి

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సూచించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఆయన హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి మాట్లాడారు. ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు ప్రజావాణి కోసం ప్రత్యేక రిజిస్టర్లు నిర్వహించాలని, ప్రజల నుంచి రెండో సారి ఫిర్యాదు రాకుండా సత్వరమే పరిష్కరించేలా పని చేయాలని ఆదేశించారు

ప్రత్యేక తరగతులను పర్యవేక్షించాలి

జ్యోతినగర్, జనవరి 8: పదో తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ పేర్కొన్నారు. రామగుండంలోని మల్యాలపల్లి జిల్లా ప్రజా ప్రరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించారు. వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఉపాధ్యాయులు తయా రు చేసిన టీఎల్ఎంలను పరిశీలించి అభినందించారు. ఇక్కడ పాఠశాల హెచ్ఎం కనకయ్య, అధికారులు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమావేశాన్ని సందర్శించిన డీఈవో

ఎన్టీపీసీ టీటీఎస్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న బయోసైన్స్ ఉపాధ్యాయుల సమావేశాన్ని జిల్లా విద్యాధికారి మాధవి సందర్శించారు. పదోతరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇక్కడ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పీఎం షేక్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం జయరాజ్, అంజన్‌కుమార్, రవీందర్, రాణి, సీఆర్‌పీ రామ్‌కుమార్ ఉన్నారు.

రేషన్ బియ్యం రీసైక్లింగ్ చేస్తే కఠిన చర్యలు

పెద్దపల్లి, జనవరి 8: రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ హెచ్చరించారు. 2022-23 వానకాలం, యాసంగి సీఎంఆర్ రైస్ డెలివరీ, ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు తదితర ప్రభుత్వ లక్ష్యాలను గడువులోగా పూర్తి చేస్తామని చెప్పారు. సోమవారం రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సచివాలయం నుంచి సీఎంఆర్ రైస్ డెలివరీ, ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ తదితర అంశాలపై కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ప్రతిరోజు నిర్దేశిత లక్ష్యం మేరకు ఎఫ్‌సీఐకి సీఎంఆర్ రైస్ సరఫరాకు చర్యలు తీసుకుంటామని, జనవరి 25 వరకు పెద్దపల్లి జిల్లా నుంచి పెండింగ్ ఉన్న కస్టం మిల్లింగ్ రైస్ సరఫరా పూర్తవుతుందని వెల్లడించారు. జిల్లాలో ప్రజాపాలన దరఖాస్తులను గడువులోగా ఆన్‌లైన్ చేస్తామని తెలిపారు. వీసీలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఏ ప్రేమ్‌కుమార్, మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

సత్వరమే పరిష్కరించాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

పెద్దపల్లి, జనవరి 8: ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్‌తో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

విద్యుత్ మీటర్ల తనిఖీ

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 8: గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో ఉన్న విద్యుత్ సర్వీస్ మీటర్లను సోమవారం ట్రాన్స్‌కో అధికారులు తనిఖీ చేశారు. టీఎస్ ఎన్‌పీడీసీఎల్ సూపరింటెండెంట్ సుదర్శనం ఆదేశాల మేరకు అధికారులు సర్వీస్ మీటర్లను పరిశీలించారు. మీటరు సీల్, కేటగిరీ, కనెక్షన్ లోడ్, గృహ సముదాయం నుంచి దుకాణాలకు కరెంట్ వినియోగంపై పరిశీలించారు. గృహజ్యోతి పథకంలో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రణాళికకు ఈ తనిఖీలు దోహదపడుతాయని వారు పేర్కొన్నారు.

పాఠశాలకు కుర్చీలు వితరణ

పెద్దపల్లి రూరల్, జనవరి 8: పెద్దబొంకూర్ జడ్పీ ఉన్నత పాఠశాలకు బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మిట్టపల్లి శ్రీనివాస్ తన తండ్రి మిట్టపల్లి శంకరయ్య జ్ఞాపకార్థం కుర్చీలు వితరణ చేశారు. హెచ్ఎం సుదర్శన్, వెంకటరమణ, శ్రీనివాస్ రాజేందర్, రవి, తిరుపతిగౌడ్, అనిల్ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ

పతకాలు సాధించిన క్రీడాకారులతో కరాటే ఇన్‌స్ట్రక్టర్లు

మంథని, జనవరి 8: అంతర్రాష్ట్ర కరాటే పోటీల్లో మంథనికి చెందిన జపాన్ షిటోరియా కరాటే విద్యార్థులు ప్రతిభ చూపారు. హన్మకొండ జిల్లా పరకాల మయూరి గార్డెన్‌లో అంతర్రాష్ట్ర కరాటే పోటీల్లో శిక్షకుడు, కాయ్ రాష్ట్ర స్పోర్ట్స్ కమిషన్ చైర్మన్ కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో మంథనికి చెందిన జపాన్ షిటోరియా కరాటే అకాడమీ విద్యార్థులు కటా, కుమితి విభాగంలో బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించారు. పతకాలు సాధించిన వారిలో తైబా, అశ్విన్‌బాబు బండారి మణికంఠ, వర్షిత్, అనీశ్వర్, అక్షయ్, కీర్తన్, రాఘవ, రక్షిత్‌రాణా ఉన్నారు. వారిని జపాన్ షిటోరియా కరాటే రాష్ట్ర అధ్యక్షుడు, కాయ్ రిఫరీ కమిషన్ చైర్మన్ పాపయ్య, కాయ్ రాష్ట్ర అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్, గౌరు రాజిరెడ్డి, ఆర్గనైజర్ మాడ సంపత్, ఇన్‌స్పెక్టర్ హాసిని అభినందించారు.

కరాటే పోటీల విజేతలకు అభినందనలు

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 8: పరకాలలో జరిగిన క్రియేటివ్ కరాటే ఆర్గనైజేషన్ నిర్వహించిన పోటీల్లో పట్టణంలోని స్పెక్ట్రా ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు గాలిపెల్లి జోసెఫ్, దాసరి చరిత్ బంగారు, కుసుమ అఖిల్ వెండి పతకాలు సాధించారు. సోమవారం పాఠశాలలో ఈ విద్యార్థులను కరస్పాడెంట్ సాయిలీల, డైరెక్టర్ శ్యామ్ అభినందించారు.

ప్రభాకర్‌రావు మృతి పార్టీకి తీరనిలోటు

పెద్దపల్లి టౌన్, జనవరి 8:హనుమంతునిపేటకు చెందిన గన్నమనేని ప్రభాకర్ రావు మరణించడం బీఆర్ఎస్‌కు తీరనిలోటని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ప్రభాకర్‌రావు మరణించగా మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం పెద్దపల్లి దవాఖానకు తరలించారు. మనోహర్‌రెడ్డి దవాఖానలో ఆయన మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ప్రభాకర్‌రావు మరణం తనను కలిచివేసిందన్నారు. సర్పంచ్ తీగల సదయ్య, నాయకులు బయ్యా కొమురయ్య, బండి సతీశ్, సది, బాలసాని శ్రీనివాస్ ఉన్నారు.

కృష్ణానగర్ లో సమ్మక్క సారక్కల గద్దెల నిర్మాణం

రామగిరి, జనవరి 8 : కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధి కృష్ణానగర్ (సెంటినరీకాలనీ జోన్-1) లో రౌతు శివ పటేల్ ఇంటి ఆవరణలో ప్రతిష్టంచనున్న సమ్మక్క - సారక్క గద్దెల నిర్మాణాలకు సోమవారం పూజలు నిర్వహించారు. త్వరలో సమ్మక్క - సారక్క ఉత్సవాలు ప్రారంభమవుతున్న దృష్ట్యా, పూజారి శివ పటేల్ సొంత ఖర్చుతో వీటిని నిర్మిస్తున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆరెల్లి దేవక్క- కొమురయ్య, సర్పంచులు గంట పద్మ - వెంకటరమణారెడ్డి (కల్వచర్ల), పల్లె ప్రతిమ- పీవీరావు (రత్నాపూర్), ఉప సర్పంచ్ వేముల కనకయ్య, వార్డు సభ్యుడు తన్నీరు ప్రదీప్, భక్తులు పాల్గొన్నారు.

పూజలో పాల్గొన్న ఎంపీపీ దేవక్క కొమురయ్య, సర్పంచ్ పల్లె ప్రతిమ

ఆరోగ్యంపై అప్రమత